# అతివేగంతో బైక్ ని ఢీకొన్న కంబాల కారు



* తునాతునకలైన బైక్.....
* ప్రమాదం పై అయితే ఏంటి అన్నట్లు... లైట్ తీసుకుంటున్న సిబ్బంది...?????




**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 10 :--** అతివేగం ఒక కుటుంబాన్ని ఆగాధంలోకి నెట్టేసింది సానుభూతి చూపించాల్సిన సమయంలో అయితే ఏంటి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నట్లు స్థానికుల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మనిషి ప్రాణం అంటే ఇంత నిర్లక్ష్యమా అంటూ పలువురు పలు రకాలుగా ప్రశ్నిస్తున్నారు. ఇది గోకవరంలోని శుక్రవారం ఉదయం వీరలంకపల్లి సెంటర్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో వీర్లంకపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి బైక్ కాస్తా కారు స్పీడుకు తునాతునకలయ్యింది అంటే ఎంత స్పీడ్ డ్రైవింగ్ తో వస్తేనే ఇలా జరుగుతుంది అని ప్రమాద సంఘటన చూసినవాళ్లు గుండెలు పగిలేలా చెప్పకనే చెబు తున్నారు అంటే బైక్ ని కారు ఎలా గుద్దిందో అర్థం అవుతుంది. దీనికి సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి గోకవరం వైపు నుండి రాజమండ్రి వైపుకు గోకవరం కి చెందిన విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామ సేన అధ్యక్షుడు భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాస్ కి చెందిన ఎ పి 40 ఎఫ్ ఎఫ్ 99 నెంబర్ గల సింహ వాహిని జోగులాంబ అనే ముద్దు పేరుగా పెట్టుకున్న కార్ అతి వేగంతో నిర్లక్ష్యంగా నిషేధిత హారన్ కొట్టుకుంటూ వీర్లంకపల్లి గ్రామ సమీపానికి వెళ్లేసరికి అదే గ్రామానికి సంబంధించిన నంగిరెడ్డి త్రిమూర్తులు (44) అనే అతను తన మోటార్ బైక్ పై కోరుకొండ వైపు నుంచి గోకవరం వైపుకు వస్తుండగా కంబాల శ్రీనివాస్ చెందిన కారు బలంగా ఢీ కొట్టడంతో త్రిమూర్తులు బండి పై నుండి కింద పడిపోగా బలమైన గాయం అయ్యి కాలు విరిగిపోయినట్లు తెలిసింది. కారు దూకుడుకు త్రిమూర్తులకు చెందిన బైక్ పూర్తిగా ధ్వంసం అయి పోవడం చూస్తుంటే గుండెలు గుబెల్ మనిపిస్తుందని స్థానికులు అంటున్నారు. రోడ్డు ప్రమాద సంఘటన తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో గాయపడిన త్రిమూర్తులను స్థానికులు హుటాహుటిన రాజమండ్రిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలుస్తుంది.

**కంబాల కాన్వాయ్ దాటికి ఇందుకూరులోను త్రుటిలో తప్పిన ప్రమాదం :---**

గతవారం దేవీపట్నం మండలం పెనికలపాడు గ్రామానికి ఇదే కాన్వాయ్ అతివేగంగా ఇందుకూరు పేట మీదుగా వెళుతున్న సందర్భంలో కనీసం ఊరిలో కూడా నియంత్రణ లేకుండా నిషేధత హారన్ లు ఉపయోగించుకుంటూ వెళ్లడంతో ఆ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులకు త్రుటిలో ప్రమాదం తప్పి బతికి బయటపడ్డారు అని అదే గ్రామానికి చెందిన ఆ యువకులు శుక్రవారం వీరలంకపల్లిలో జరిగిన ప్రమాద సందర్భాన్ని బట్టి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. అంటే ఆ ఊరు కాదు ఈ ఊరు కాదు ఏ ఊరు వెళ్ళిన నిషేధిత హారన్ లు ఉపయోగించుకుంటూ అతివేగంగానే ఈ వాహనాలు వెళుతున్నాయని వీటిని నిరోధించకపోతే ఎవరి ప్రాణ మైన పోతే ఆ ప్రాణాన్ని తిరిగి తీసుకురాగలరా అంటూ పలువురు సంబంధిత అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలీస్ శాఖ ఒత్తిడిలను తలవంచకుండా ప్రజల రక్షణను దృష్టిలో పెట్టుకుని గోకవరం మండలంలో సుమారు 15 నుండి 20 వాహనాల వరకు ఇలాంటి హారన్ లు ఉన్నట్లు అత్యంత విశ్వాసమే వర్గాల సమాచారం మేరకు తెలుస్తుంది వాటి అన్నిటి పైన స్పెషల్ డ్రైవర్ నిర్వహించి ఆ వాహనాలు వాటికున్న హారన్ లను తనిఖీ చేసి శబ్ద కాలుష్యం నిరోధించడం కొరకు మోటార్ వెహికల్ చట్టం నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి వాటిని తొలగించాలని పలువురు కోరుకుంటున్నారు.

# పైప్ లైన్ మరమ్మతు పనులు చేపట్టి నీటి సమస్యను పరిష్కరించాలి



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 10**

అధికారుల నిర్లక్ష్యం వల్ల సి ఎస్ పురంలో నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భూగర్భ జలాలు సమృద్ధిగా ఉన్నా, ఆ ప్రాంత ప్రజలకు నీళ్లు అందని పరిస్థితి నెలకొంది. ఇటీవల విద్యుత్ శాఖ అధికారులు కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసే క్రమంలో గంగాభవాని వాటర్ ప్లాంట్ సమీప ప్రాంతంలో నీటి పైపులు పగిలిపోయాయి. పైపులు దెబ్బతిన్న విషయం తెలిసినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు కాని, ఆర్డబ్ల్యూఎస్ అధికారులైనా, పంచాయతీ అధికారులు కాని స్పందించకపోవడంతో స్థానికులకు నీటి సరఫరా తీవ్రంగా ప్రభావితమైంది. పైపులు పగిలి నెలరోజులైనా సమస్యను పరిష్కరించడానికి ఎటువంటి చర్యలూ తీసుకోలేదని, నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. పైపు లైన్ పగిలిపోయి నెల రోజులు దాటిన ఇప్పటివరకు పట్టించుకోవడం లేదంటూ వాపోతున్నారు. తాగునీటి సమస్యపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులు పగిలిపోయిన ప్రదేశాన్ని మరమ్మత్తు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని సమస్యను పరిష్కరించాలని కోరారు.

# పొదిలిలో ఘనంగా ఆల్ఫా విద్యాసంస్థ వీడ్కోలు సంబరాలు




**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 10**

పొదిలిలో ఆల్ఫా విద్యాసంస్థ వీడ్కోలు సంబరాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం నాడు స్థానిక విశ్వనాధపురం లో గల ఆల్ఫా స్కూల్లో సంబరాలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఇతర విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయులు తదితరులు ఘనంగా వీడ్కోలు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆల్ఫా విద్యాసంస్థల చైర్మన్ మాల కొండారెడ్డి, పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్, కంభం ఆల్ఫా స్కూల్ ప్రిన్సిపాల్ రితీష్ నాయర్ పొదిలి ఆల్ఫా స్కూల్ ప్రిన్సిపాల్ వేల్పుల వెంకట్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులు ఎదిగేపిల్లలను సెల్ ఫోన్స్,, జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచాలి

**గోకవరం సి హెచ్ సి సూపర్డెంట్ డాక్టర్ ఎల్ రామలక్ష్మి**






**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 10 :--** గర్భవతులకు ఎదిగే పిల్లలకు సెల్ ఫోన్లు జింక్ ఫుడ్ లు దూరంగా ఉంచాలని లేకుంటే వాటి వైరస్ వీళ్ళ ఎదుగుదలపై పడుతుందని గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ ఎల్ రామలక్ష్మి అన్నారు. గోకవరం సి.హెచ్.సి నందు పోషన్ పఖ్వాడా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం ఆసుపత్రి సూపరిండెంట్ డా. రామలక్ష్మి ఆధ్వర్యంలో గైనకాలాజిస్ట్ డా.వి. భాగ్యశ్రీ, పెడియాట్రీషియన్ ఝాన్సీ,మరియు డా. మౌనిక సమక్షంలో ఐ.సి.డి.ఎస్ ఎ.సి.డి. పి.ఓ. వరలక్ష్మి గోకవరం సెక్టార్ సూపర్ వైజర్ పెద్దలక్ష్మి, తశీటికొండ సూపర్ వైజర్ ఇందిరా రాణి నిర్వహించారు. గురువారం మొదలు 9నుండి ఏప్రిల్ 23వరకు జరుగుతాయని ప్రతీ రోజు వివిధ సెంటర్స్ లో మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో సమన్వయంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం లో డా. భాగ్యశ్రీ, డా. ఝాన్సీ గర్భవతులు తీసికోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం మరియు బాలింతలు తీసుకోవలసిన ఆహారము బ్రెస్ట్ ఫీడింగ్, అనుబంధా హారం మరియు పిల్లలలో మైల్ స్టోన్స్, గురించి అక్కడకు వచ్చిన , గర్భవతులకు బాలింతలు తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డా. సాయికృతి, హెచ్ . వి. రాజేశ్వరి, ఎశీ. పి.హెచ్. ఏ లు పవన్, రమణ, శ్రీనివాస్ ఏ.ఎన్.ఎమ్ లు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# రంపచోడవరం కేంద్రంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ డిమాండ్**



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 10:** పోలవరం జిల్లా రంపచోడవరం మేజర్ పంచాయతీ కేంద్రంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తక్షణమే శాశ్వత డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో ప్రతిరోజూ టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోతున్నప్పటికీ, దానిని శాస్త్రీయంగా తరలించేందుకు లేదా నిల్వ చేయేందుకు సరైన వేదిక లేకపోవడం ఆందోళనకరమని తెలిపారు. ప్రస్తుతం చెత్తను నివాస ప్రాంతాల సమీపంలో లేదా రహదారుల పక్కన పడవేయడం వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రంపచోడవరం పరిధిలో తగిన స్థలాన్ని గుర్తించి, ఆధునిక సదుపాయాలతో కూడిన డంపింగ్ యార్డ్‌ను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని కోరారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో చెత్త నిల్వల వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ నిర్వహణకు అవసరమైన నిధులతో పాటు చెత్త తరలింపు వాహనాల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బొప్పెన కిరణ్ హెచ్చరించారు.

## గోల్ కొట్టి మన్యం కప్ 3ను ప్రారంభించిన జమాల్ ఖాన్





**చింతూరు, పెన్ పవర్ ఏప్రిల్ 10:** చింతూరు మండల కేంద్రంలోని సంత మార్కెట్ క్రీడా వేదికగా మారింది. అల్లూరి సీతారామరాజు ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మన్యం కప్--3 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మొహమ్మద్ జమాల్ ఖాన్ శుక్రవారం గోల్ కొట్టి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతను క్రమశిక్షణ, పట్టుదల, జట్టు భావన వైపు నడిపిస్తాయని పేర్కొన్నారు. గెలుపు ఓటములు సహజమని, కానీ ఆడే ప్రతి క్షణం నేర్చుకునే అవకాశం అని యువతను ఉత్సాహపరిచారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి టోర్నమెంట్లు యువ ప్రతిభను వెలికితీసే వేదికలుగా నిలుస్తాయని అన్నారు. మన్యం కప్ 3 పోటీలతో చింతూరు ప్రాంత యువతలో కొత్త ఉత్సాహం నెలకొంది. క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

ఈ టోర్నమెంట్‌లో వివిధ ప్రాంతాల జట్లు పాల్గొంటూ పోటీని రసవత్తరంగా మార్చనున్నాయి.

## అచ్చుతాపురం గ్రామపంచాయతీ చలివేంద్రాలు ఏర్పాటు



**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 10 :--** అచ్చుతాపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మండల తెలుగు రైతు అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, గోకవరం గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పిట్టా అరుణ్, అచ్చుతాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోల ఏసుబాబు, నాయకులు ఆకుల కాశి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,గ్రామ ప్రజలు చలివేంద్రాన్ని ఉపయోగించుకుని వడదెబ్బ నుండి రక్షణ పొందాలని కోరారు. కార్యక్రమంలో అచ్యుతాపురం విలేజ్ రెవెన్యూ అధికారి దివాకర్ బాబు, పంచాయతీ గుమస్తా సోడసాని భీమరాజు, మద్దా నరసింహ, గోకా రమేష్, దేసాల ప్రసాద్, మద్ద చిన్నబాబు, గోక దుర్గ బాబు, ఏగి చిన్ని బాబు పాల్గొన్నారు.

# చిన్నారుల మెదడు అభివృద్ధికి తొలి మూడు సంవత్సరాలే కీలకం

* గంగవరం మండలంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహణ



**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 10:** చిన్నారుల జీవితంలో తొలి మూడు సంవత్సరాలు మెదడు అభివృద్ధికి అత్యంత కీలకమని, ఈ దశలో తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపడం ద్వారా వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి వి. సుచరిత ఆదిలక్ష్మి పేర్కొన్నారు. గంగవరం మండలంలోని చిన్నగార్లపాడు, పెదగార్లపాడు అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఆమె సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జననం నుంచి రెండు సంవత్సరాల లోపు పిల్లల్లో మెదడు అభివృద్ధి సుమారు 80 శాతం జరుగుతుందని, ముఖ్యంగా 0 నుంచి 3 సంవత్సరాల మధ్య పిల్లల పెరుగుదల అత్యంత ప్రాధాన్యత కలిగిన దశ అని వివరించారు. అలాగే టీవీ, సెల్ ఫోన్, ట్యాబ్, ల్యాప్‌టాప్ వంటి స్క్రీన్ పరికరాలు చిన్నారుల అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతాయని, వీటి వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ప్యాక్ చేసిన జంక్ ఫుడ్ వల్ల రక్తపోటు, గుండె జబ్బులు, మూత్రపిండాల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించి, వాటి బదులుగా స్థానిక సాంప్రదాయ ఆహారాన్ని అలవాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. సీత, మహిళా కార్యదర్శి పాపాయమ్మ,

గర్భిణీలు, బాలింతలు, ఆశా వర్కర్లు, వార్డ్ సభ్యురాలు మడకం వెంకటలక్ష్మి, అంగన్వాడి టీచర్లు కే. సోమలమ్మ, ఎం. రాజలక్ష్మి, పి. చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

